శ్రీః

శ్రీ విద్యాస్త్రము — ౫

కౌలమర్మ విభేదినీ

రచయిత

శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీ విద్యాశంకర పదమావేశ
ప్రకాశిత జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ
మహంతాచార్య స్వాములవారు

స్వభాను ఫాల్గున బహుళ అమావాస్య

1944

శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీ పీఠ సహాయ కార్యదర్శి
:కొల్లిపాటి వెంకట సుబ్బారావుచే
ప్రకటితము

 మూల్య మొక రూప్యము.

శ్రీసదనము — గుంటూరు

శ్రీః

శ్రీ విద్యాపత్రము – ౫ 27/73 ౨౨-3-'73

శుద్ధస్ఫటిక సంకాశం సచ్చిదానంద విగ్రహమ్
దాతారం సర్వకామానాం కామేశ్వర ముపాస్మహే॥
కామేశ్వరీం పరామీడే కాదిహాది స్వరూపిణీమ్।
మాతృకావర్ణ లిప్తాఙ్గీం మహాశ్రీ చక్రమధ్యగామ్॥

కౌలమర్మ విభేదినీ

ఇదివఱకు శ్రీ విద్యాపత్రములో నగ్రగణ్యములు రెండు వినియోగింపఁబడినవి. కౌలికులు దమ తస్కరభావమును సర్వవిధముల నవలంబించి సహజ సిద్ధమగు వంచకత్వముతో మెలగుచున్నట్లూహింప వలసి వచ్చుచున్నది. వీరలు తమ తమ తస్కరత్వ వంచకత్వములు మీఱఁ దేలుకుట్టిన దొంగ వలె నంతరంగమునఁ బొక్కుచు వెలుపలకు గంభీరమగు మౌనమును ధరియించి యున్నట్లు నభినయింపుచున్నను వీరలను లోకమున నెఱుఁగని యిరుగు పొరుగు వారలు లేకపోలేరు. వారలను కౌలికులు పశువులనియు మూర్ఖులనియు నపహసింపుచు నిజేచ్ఛ జరించుచుండుట నెల్లరకును దెలిసిన విషయమే. కాని పాప మిరుగు పొరుగు వారల వివేకముచే నైననేమి కారణాంతరములచే నైన నేమి ఏమియునన లేక నూరకుండుటచే నీకౌలికులు దమదుర్నయముచేఁ జెలరేగుచున్నారలు అట్టి దుర్న

యమునుండి వైదిక ధర్మమును రక్షింప నీకౌలమర్మ విభేదిని వినియోగింపఁ బడుచున్నది.

ఈ కౌలమర్మ విభేదిని యందు - కులార్ణవ తంత్రము నందు నుత్తమ ధర్మములుగఁ జిత్రింపఁబడినట్టియు శ్రుతిస్మృతి సదాచారములచే నత్యంతము ప్రతిషిద్ధములుగ నిర్వచింపఁ బడినట్టియు విశేషము లుల్లాసక్రమమున నత్తి ప్రకటింపఁబడు చున్నవి. అట్టి విశేషముల వలన కౌలికుల యందలి మ్లేచ్ఛ చండాలాదిభావము వైదిక ధర్మ నిష్ఠులకుఁ బుష్కలముగఁ దెలియ వైదికధర్మ నిష్ఠులగు ద్విజులీ కౌలికాధములగు బ్రాహ్మణ వేషధారుల నుండి సర్వ విధముల దొలగి తమ ధర్మము నుండి ప్రత్యూతి జెందకుందురుగాక! వైదికధర్మ నిష్ఠులీ కౌలికాధములగు బ్రాహ్మణాధములెట్టి వైభవముతో బాహ్యమునకు రజ్జుసర్పమట్టులు భాసించుచున్నను వాస్తవముచే మ్లేచ్ఛ చండాలాది సదృశులే, వేయేల నంతకంటెను నికృష్టులగు దుర్మార్గులే యని యెంచి యట్టి బ్రాహ్మణ వేషధారులతో సహవాస సహభోజన సవ్యవహార సంసర్గము లందుఁ మ్లేచ్ఛ చండాలాది జాతులతో నెట్టి విధమునఁ జరింపుచున్నారో యా తీరున సర్వ విధముల నీకౌలికాధముల సర్వ విధముల నస్పృశ్యులగు పంచములుగాఁ దెలిసికొని వ్యవహరించుచుండ వలయును. లేనిచో సర్వవిధముల ననర్థములకుఁ బాల్పడుదురు. ధర్మవిశేషము - ఇఁక నిచట ప్రదర్శింపఁబడిన మర్మశ్లోకముల విశేషమునుండి వైదిక ధర్మమునకుఁగల విభేదమును దెలుపుటయేకాక నిట్లు కౌలధర్మము నాశ్రయించియుం

డిన బ్రాహ్మణవేషధారులు దుంబరఫలమట్లు సంతరంగమున నెట్టి హేయస్థితియందుబడియున్నారలో యయ్యాదిసంక్షేపం బుగ వివరింపబడుచున్నది. ప్రాజ్ఞులు ధర్మసూక్ష్మమును గమనింతురుగాక! ఇందు ప్రథమమునుండియు నుల్లాసక్రమమున కులార్ణవమునందలి కౌలమర్మము చక్కగ వెల్లడి చేయఁబడును.

ఉల్లాసము – ౧ " మొదటియుల్లాసమునకు " జీవస్థితి కథనమను నామ మీయఁబడియున్నది. ఇందలి దేవీప్రశ్నము సర్వ నరులకు నొక్క పెట్టున ముక్తిలభించు సాధనమని "కేనోపాయేన దేవేశ ముచ్యతే" యను వాక్యము వలన దెలియుచున్నది. ఇట్టి ముక్తిసాధనమును గూర్చిన ప్రశ్నకు సమాధానముగఁ జెప్పఁబడిన

"బహునాత్రికి ముక్తేనరహస్యం శ్రుణుపార్వతి।
కులధర్మమృతే ముక్తిర్నాస్తి సత్యంనసంశయః"॥ అను

వాక్యమువలన - కులధర్మము - దక్క వేఱొండు దానివలన ముక్తిలభించదను ప్రతిజ్ఞ చేయఁబడుచున్నది. దీనింబట్టి ముక్తికి కులధర్మమే సాధనము వేరొకటి యెంతమాత్రమును గాదని యీయుల్లాసమునందు నిర్వచింపబడియున్నది. వైదిక ధర్మము - వైదిక ధర్మమునందు ముక్తికి జ్ఞానమన బ్రహ్మజ్ఞానమే ముక్తికి సాధనమనియు నట్టి జ్ఞానము సర్వకర్మసన్యాస పూర్వకముగ నాశ్రయింపఁబడిన బ్రహ్మనిష్ఠ, లేక జ్ఞాననిష్ఠయను దానివలన నలవడుననియు నట్టి సర్వకర్మసన్యాసమునకుఁదగు యోగ్యతయగు సాధన చతుష్టయ సంపత

గలుగువఱకు ప్రతిద్విజుఁడును స్వవర్ణాశ్రమోచిత నిత్యనై
మిత్తి కర్మానుష్ఠానము నాచరింపఁ వలయుననియు మన్వాది
స్మృతుల ప్రతిహాతముగ శాసింపుచున్నవి — ఇట్టి శాసనము
నకు పరమ ప్రమాణములు — "సత్యంవద" "ధర్మంచర"
యను వేదాను శాసనములు — ఇట్టి "సత్యంవద" యను
విధ్యర్థ జ్ఞానముకొఱకు వేదవ్యాస మహర్షి "అథాతో బ్రహ్మ
జిజ్ఞాసా" యను సూత్రము మొదలుఁగల్గిన వేదాన్త
మీమాంసా శాస్త్రము నుపదేశించెను. ఇఁక "ధర్మంచర"
యను విధ్యర్థ జ్ఞానముకొఱకు జైమినిమహర్షి "అథాతో ధర్మ
జిజ్ఞాసా" యను వైదికధర్మ మీమాంసా శాస్త్రము నుప
దేశించెను. ఈరెండు దర్శనములయొక్క పరమ తాత్పర్య
మన-భారతభూమియను నార్యావర్తనమున సృష్ట్యాదినుండియు
స్వభావముచేఁ జనించియున్న — "ద్విజులు, ద్విజసములు,
శూద్రులు, శూద్రసములు, అస్పృశ్యులు అను నైదు
తరగతులందును అస్పృశ్యులను విడచి మిగిలిన
నాలుగుతరగతుల ప్రజలందరును వారి వారిజాతికిఁదగువిధమున
ధర్మ వ్యవస్థను జేయుట యందు ద్విజులకు నుద్విజసములకును
వర్ణాశ్రమ వ్యవస్థచే నుచితములగు ధర్మములు శ్రౌతము
లనియును స్మార్తములనియు విభాగముచే నుపదేశింప
బడి యవ్వాని విధానము గల్పసూత్రమను పేర నొప్పు గ్రంథ
విశేషములతో నొప్పారు చున్నది. శూద్రులకు బౌరాణికమను
విధాన ముపదేశింపఁ బడియున్నది. అస్పృశ్యులనఁ జండాలాది
విభేదములతో నొప్పుజాతులు. వీరలకెట్టి విధానమును
శ్రుతి స్మృతులు విధించి యుండక వృత్తి విధానమును

మాత్రము గల్పించి యున్నవి. అట్టి చండాలాది జాతులు దమకు నుచితమగు జీవికలతో గ్రామాంత ప్రదేశము లందు మాలపల్లెలను స్థలంబుల నివసించి యుండుట సకల జన విదితము - శ్రుతి స్మృతులందు తెలియ వచ్చెడి విధి శాస్త్రమంతయు - "సత్యంవద ధర్మంచర" యను విధులు ప్రధానముగా గల్గి - "బ్రహ్మవిదాప్నోతిపరమ్" అను సకల శ్రుతి శిరోవతంస పురుషార్థమైన సమన్వయమును జెందు చున్నది. - ఏతద్విషయమునే శ్రీ కృష్ణ భగవానులు "లోకేస్మిన్ ద్వివిధానిష్ఠాపురా ప్రోక్తామయానఘ" యని యుప దేశించి యున్నారలు - ఇక నైహికాముష్మికములకును నిశ్శ్రే యసమునకును సర్వ విధముల బాధకమగు మహా పాతక ములను సంకరీకరణములను మలినీ కరణములను, అవకీర్ణక రణములను జాతి భ్రంశకరణములను బోధించు నిషేధ శాస్త్రమంతయు "నానృతంవదేత్। నపరదారాంగచ్ఛేత్। నసురాంపిబేత్। సకలంజంభక్షయేత్॥ బ్రాహ్మణోనహం తవ్యః" మొదలుగాగల ప్రతిషేధములు మూలముగా గల్గి ప్రవర్తించుచున్నది. పాతకములలో సురాపానము స్వర్ణస్తే యము, బ్రహ్మహత్య గుర్వంగనాగమనమును మహాపాతకము లుగా నిర్వచింపబడి యున్నవి. ఇందు - బ్రహ్మహత్యయన బలువిధములగు నర్థమును గ్రహింపవలయును - బ్రహ్మశబ్దము నకు - బ్రాహ్మణుడనియును, జీవుడనియును చతుర్ముఖబ్రహ్మ యనియును బ్రహ్మలోకమనియును వేదమనియును నైదారు విధములగు నర్థము సుప్రసిద్ధముగ దెలియవచ్చెడిని - ఇట్టి యర్థ సందర్భమును యోజించినచో బ్రహ్మహత్యయన

బ్రాహ్మణ హింస, జీవహింస, యను రెండు విధములగుఁ బ్రత్యక్ష హింసలు గాక - వేదముల ప్రమాణములనియును ధూర్త కల్పనము లనియును, నికృష్టములనియును భావముచే నవ్వాని తిరస్కారముచే సంసిద్ధమగు యథేష్టాచరణము గూడ బ్రహ్మహత్యయనిఁ జెప్పఁబడును - దానం జేసియే బ్రహ్మహత్యయనునది మహాపాతకములలోఁ గూడ నగ్రగణ్యమనియు నద్దానికి ప్రాయశ్చిత్త మించుకేఁయు లేదనియు గూడ మన్వాది స్మృతులు వచించునట్లు ఘోరపాతకముగా వినవచ్చుచున్నది. చెప్పబడుచున్నది, కనవచ్చుచున్నది.

ఇట్లు ప్రతిషేధ శాస్త్రమువలనను ప్రాయశ్చిత్త శాస్త్రము వలనను దెలియవచ్చుచున్న విషయమంతయు నధర్మమని చెప్పబడుచున్నది. ఇట్లు కర్తవ్యాంశమగు విషయమగు ధర్మమును నిషిద్ధమును హేయమగు నధర్మమును బోధింపు ప్రమాణగ్రంథరాజములు శ్రుతులును మన్వాది స్మృతులును - ధర్మబ్రహ్మ మీమాంస శాస్త్రమును. ఇట్టి ప్రమాణశాస్త్రమునకు ననుగుణముగ బోధింపఁబడునదియు నాచరింపఁబడునదియును ధర్మమగుచు నైహికాముష్మిక నిశ్శ్రేయసములకు సాధనమగుచు పురుషార్థ మనఁబడుచున్నది. తద్విరుద్ధముగ బోధింపఁబడునదియు, నాచరింపఁబడునదియు నధర్మమగుచు సర్వవిధముల నరక హేతువగుచున్నది.

కులధర్మము- ప్రకృతము కులార్ణవముచే బోధింపఁబడుచున్న కుల ధర్మమనునది-శ్రుతి స్మృతులచేఁ జెప్పఁబడకపోవుట యటుండనట్టి శ్రుతి స్మృతులచే మహాపాతకములమాటయుని

చెప్పందగినంతటి ఘోరముగ నున్నయది — ఏతద్విషయము రెండవయుల్లాసమునఁ దెలియవచ్చెడిని.

ఉల్లాసము ౨ — రెండవ యుల్లాసమునకుఁ గులమహాత్మ్యమని పేరు. ఇందుఁ గులమాహాత్మ్య మిట్లుఁ దెలియవచ్చుచున్నది.

"సర్వేభ్యశ్చోత్తమా వేదా వేదేభ్యో వైష్ణవం పరమ్।
వైష్ణవాదుత్తమం శైవం శైవాద్దక్షిణముత్తమమ్॥
దక్షిణాదుత్తమం వామం వామాత్సిద్ధాన్తముత్తమమ్।
సిద్ధాన్తాదుత్తమం కౌలం కౌలాత్పరతరం నహి॥
చతుర్వేదీ కులాజ్ఞానీ శ్వపచాదధమః ప్రియే।
శ్వపచోఽపి కులజ్ఞానీ బ్రాహ్మణాదతిరిచ్యతే॥
సర్వకర్మవిహీనోఽపి వర్ణాశ్రమవివర్జితః।
కులనిష్ఠః కులేశానిభుక్తిముక్త్యోః సభాజనమ్"॥—అ౨

పై నాలుగు శ్లోకములును గులేసని యొక్క కవిత్వమేగాని వేరొండుగాదు. ఈ శ్లోకములవలన దెలియవచ్చెడి యర్థ విశేషముకూడ శ్రుతిస్మృతిపురాణేతిహాసములందునఁ గాని వేదముల యొక్క యంగములందుగాని యుపాంగములందు గాని యెచ్చటను వినరాదు-గనరాదు. ఈ శ్లోకములకీ కులార్ణవమే యాకరము. కులేశుడేకవి. కవి హృదయ మన్నచో చార్వాక జైన బౌద్ధ హృదయ సదృశమగునట్టి వేదవిద్వేష నిందా పూరితమగు సహృదయము. ఈ శ్లోకములను విలోమముగా యోజించిన నీసహృదయుని యొక్క వేద విద్వేషము వేదనిందయు సువ్యక్తమయ్యెని — అదెద్ది

యన — కౌలముకంటె పరతరము లేదు గావున కౌల
మే పరమధర్మము. కౌలముకంటె దక్కువ సిద్ధాంతము.
సిద్ధాంతము కంటె నికృష్టము వామము, వామముకంటె
హీనము దక్షిణము దక్షిణము కంటె కనిష్టము శైవము.
శైవముకంటె న్యూనము వైష్ణవము వైష్ణవము కంటె
నధమము వేదములు - అని యభిప్రాయము గులేశుడగు
కవిచే నిర్వచింపఁ బడి యున్నది. ఇక వేదముల కంటె నధమ
మించుకేనియును నుచ్చరింపఁ బడలేదు. ఇందు వేదములకును
గులేశు నభీష్టమునకును నను క్రమముగా -
వైష్ణవము శైవము దక్షిణము వామము, సిద్ధాంతము అను
నైదు మతముల పేరులట్లుఁబదములు ప్రయోగింపఁ బడియున్నవి.
అవ్వాని భావమేమియో యయ్యది కులేశ కులేశానులకే
యగమ్యగోచరము. మనకు దెలియదగు విశేషమిందు
లేదు. ఇఁక మనకు దెలియదగు విశేషము కులధర్మమును
నద్దాని మహాత్మ్య స్వరూపములు. ఇచ్చట నిర్వచింపఁ బడిన
న్యూనాధిక విశేషమునకు కులేశుని యొక్క మదరా లాపము
దక్క వేరొండు గారణము దెలియరాదు. కౌలపుటతిశయము
చతుర్వేదీ యను రెండు శ్లోకములచేఁ బలుక బడుచున్నది -
ఎట్టులన్నిన నాలుగు వేదములను జదివిన బ్రాహ్మణుడైనను
కులజ్ఞానమును గలిగి యుండకపోయినచో - శ్వపచాధముడన
చండాలాధముని కంటె నికృష్టుడనియు గులజ్ఞానమును గల్గిన
శ్వపచుడు గూడ బ్రాహ్మణుని కంటె గూడ నధికుడగు
చున్నాడనియు, జాతి వర్ణము ఆశ్రమము ధర్మము మొదలగు
వానితో నెట్టి యవసరము లేకుండ ద్విపాద మాత్రుడగు

నరుడు కుల జ్ఞానమును బొందినచో నట్టివాఁడు భుక్తి ముక్తులకు నిలయమగుచున్నాడనియు జెప్పుటచే నీకులేశనకు వేదము లందును, తత్ప్రతిపాదితమగు వర్ణాశ్రమాది విభాగము నందును బ్రాహ్మణాది వర్ణ చతుష్టయము నందును వారి లకు విధింపఁబడిన ధర్మ విశేషమునందును గల ద్వేషము నైరస్యము మొదలుఁగా గల హృదయ ధర్మము తేటతెల్ల మగుచున్నది. ఇయ్యది కులేశుని యందు బుష్కలమైనట్టి బ్రహ్మహత్యయను మహాపాతకమును నిర్ణయించుటకు ప్రబల మానము - దానంజేసి యీ కులేశుడు ప్రకటింపు కుల ధర్మ మునకు నిదానము బ్రహ్మహత్య యనునది. ఇయ్యది వైదిక ధర్మమున మహాపాతకములలో నగ్రగణ్యము - కుల ధర్మ ములలోఁ బరమ ధర్మము - అని సువ్యక్తము.

కులధర్మము— "పేయం మద్యం పలం ఖాద్యం సమాలోక్య
ప్రియా ముఖమ్ । ఇత్యేవాచరణం జాప్యం పరిప్రాప్యం
పరంపదమ్।

తృణం వాప్యవిధానేన ఛేదయేన్నపకదాచన ।
విధినాగాంద్విజంవాపి హత్వాపాపైర్న లిప్యతే॥

యని రెండు శ్లోకములచే కులధర్మమంతయు సూత్రప్రాయ ముగా నిర్వచింపబడియున్నది.

కులధర్మమని యతిశయముగఁ జెప్పఁబడిన ముక్తి సాధన మన్ననో-సంక్షేపంబుగ మూఁడు కార్యములుగ నిర్వ చింపఁబడి యున్నది. అందు మొదటిది మద్యపానము,

రెండవది మాంసభక్షణము మూడవది స్త్రీలయొక్క యథేష్ట గమనమును. ఇయ్యదియే యను నీ మూడు కృత్యములే యాచరణ మన్నను, జాడ్యమున్నను బొందవలసిన పరంపరమన్నను గాని వేరొండు లేదని "ఇత్యేవాచరణం" అను వాక్యమునందలి "ఏవకారము"చే నిర్వచింపబడు చున్నది. ఇక నిచట "మద్యము" పానీయపు విశేషమును గూర్చి వైదిక యల్లాసమంతయు వర్ణింపబడియున్నది. అచట ఫలమును గూర్చి సామాన్యముగ శిభూజల చరమ్మని చెప్పబడి యున్నను యిచట "విధినాగాంధర్వ జావాపిహాత్యా పాపైర్నలిప్యతే" యను నతిశయము నిర్వచింపబడియున్నది. క్షలేశమనకు నభిమతమగు విధానమున గోవునుగాని ద్విజుని గాని యన బ్రాహ్మణ, క్షత్రియ వైశ్యులలో, నెవ్వరి నైనను జంపి తన్మాంసము భక్షించినను గోవధ, బ్రాహ్మణాదివధ మొదలుగా గల వధల వలన గలుగుననెడి పాపము లెంత మాత్రమును గలుగవు అని చెప్పబడుటచే నిత్యమును మద్య పానమును గావించుటయు. మాంస భక్షణకై గోబ్రాహ్మణ వధ నవకాశము గల్గినచో జేయుటయే పరమ ధర్మమనియు నయ్యదియే కులధర్మమనియు నిర్వచించిన కులేశుని దృష్టి యందు - నసురాంపిబేత్, నకలంజంభక్షయేత్- "బ్రాహ్మణోనహంతవ్యః॥ నపరదారాంగచ్ఛేత్" అను ప్రతిషేధ శాస్త్రము తృదను గుణముగఁ బ్రవర్తించి యుండు ప్రాయశ్చిత్త శాస్త్రమును ధూర్త ప్రలాపముల కంటె నికృష్టభావమును బొందియుండిరట్లు వేద ప్రమాణవిదులు గ్రహించ గలరు. శ్రుతిస్మృతి సదాచార ప్రమాణసృష్టిచే - సురా

పానము గోబ్రాహ్మణవధ, తన్మాంస భక్షణము, పరదార గమనము స్వర్ణస్తేయమును మహాపాతకములుగా నిందింపఁబడి యట్టి మహా పాతకములను గావించు వారలు మహా పాతకులుగ దెలియవచ్చుచుండ నట్టి మహా పాతకులే యుత్తములగు కులధర్మములనియు నట్టి పాపముల నాచరించనట్టి బ్రాహ్మణుని శ్వపచాధమునకంటె నికృష్టుఁడనియు నట్టి పాపముల నాచరించు శ్వపచుడైనను బ్రాహ్మణుని కంటె నుత్తముడనియు బోధించు గురువులును తదుపదేశమే పరమ ప్రమాణములుగాఁ దద్భిన్నమగు నర్థమును బోధించు శ్రుతిస్మృతులు నికృష్టములును నప్రమాణములనియుఁ దత్ప్రమాణ బద్ధులగు ద్విజులను శ్వపచులకంటె నింద్యులని తలంచుచు నెద్దియో యొక దేవతోపాసనము వ్యాజమున సర్వ జనులను వంచింపుచు మహా పాపములగు సురాపానము గోబ్రాహ్మణ హత్య మొదలుగాఁగల యకృత్యములను జేయుచు నితరులను వంచించి జేయించుచునుండు కాలికాధములగు బ్రాహ్మణ వేషధారులగు కర్మచండాల తస్కరులు బ్రాహ్మణుల మధ్యమున బ్రాహ్మణులవలె చరింపుచుండుటకంటె ఘోరమగు సాహస మెందు నుండదని ప్రాజ్ఞులగు వైదికధర్మ నిష్ఠులు దెలిసికొనఁగలరు. నట్టి మహా పాతకులగు బ్రాహ్మణ వేషధారులను పెద్దలను భావముతోఁ జూచు ద్విజులెంతటి యజ్ఞానమున మునిగియుండిరో యూహించుటకు గూడ నవకాశము జాలకున్నది.

ఉల్లాసములు — ౩|౪|౫|౬|౭|| మూడవ యుల్లాసము మొదలుకొని యేడవ యుల్లాసము తుదివరకు గల

ఇట్టి శ్రీ చక్రము బృంద చక్రము శక్తి చక్రము భైరవీచక్రము అను నామములచే సమావేశము చేయబడిన సమూహమునందు జాతి వర్ణ కుల విభేదము లేక యే చరింపుదురా యనినచో నట్టి విషయము ఇట్లు చక్కగ నిర్వచింపబడియున్నది.

స్త్రీ వాథ పురుషః షండశ్చాండాలో వాద్విజోత్తమః।
చక్రేస్మిన్నైవ భేదోస్తి సర్వేశివ సమాస్మృతాః॥
ప్రవృత్తే భైరవీ చక్రే సర్వే వర్ణా ద్విజాతయః।
నివృత్తే భైరవీ చక్రే సర్వే వర్ణాః పృథక్పృథక్ ॥"

అని అహాహా యేమి చిత్రము - పవిత్రముగ దలంచుబడు దేవతార్చన కాలమున నేరిచిన జాతి కుల వర్ణ విభేదము లేదట. అందరు నొక్కే కులమట యథేష్టాచరణమునకు మాత్రము స్త్రీ పుం. విభాగ మాత్రమట, అందరును స్త్రీ పుం. నపుంసక చండాలాది విచక్షణ లేక నెల్లరును శివులేనట. ఇక యథేష్టాచరణమునుండి మొకలు దెలిసి లౌకిక వ్యాపారమునకు దిగినచో జాతి కుల వర్ణ స్త్రీ పుంషండ చండాలాది వ్యవహారమట. ఎంతటి దుర్న్యాయ వ్యభిచారమో ధర్మవిదులు గమనింతురుగాక!

వైదిక ధర్మము— వైదిక ధర్మమన్ననో సకల జనులను స్పృశ్యులు అస్పృశ్యులను విభాగమును జేసి యస్పృశ్యులతో స్పృశ్యులకు సహవాసమును స్పృశ్యతను గూడ సర్వవిధముల నిషేధింపుచు స్పృశ్యులకు చాతుర్వర్ణ్యముల వారలకును సహవాసము సవ్యవహారముల నంగీకరింపుచు కర్మా

చరణ కాలములందును దేవతారాధన కాలములందును నియతమగు వ్యవస్థతో ధర్మమును బోధించుచున్నది.

ఇక కౌలధర్మము సందర్భానో వ్యవహారకాలమునందు విశేషమును దేవతారాధన కాలమునందు జాత్యాది భేద రాహిత్యమును అయ్యది యత్యంతము రహస్యములు. అహోహో పవిత్ర కాలమును నవును లేని విభాగమునకు వ్యవహార కాలమందలి మావశ్యత యేమియో ప్రాజ్ఞు లూహించ దగిన విషయమే. ఇయ్యదియె కౌలాచార్యము. దుర్మార్గము లోక వంచనమును. కౌలధర్మమే పరమ ధర్మమైనచో స్త్రీపుం విచక్షణ లేకుండ సర్వ కార్యములందును క్రైస్తవులట్లు నేక కులముగ వ్యవహరించినచో బహిష్కృతమున నెన్నియో నైహిక ప్రయోజనములఁ బడయ వచ్చునే ఈ కౌలికులు దివాంధములభంగి పగటియందొక వేషము రాత్రియందొక వేషము వేయుట యేలకో? ఇట్లు వేషవైచిత్ర్యమును ధరించుటచే నాత్మ ద్రోహమును జేసికొని లోక వంచనము చేయుట కాదా. ఇట్లు వంచకత్వము కలమునందు దంగీకరింపఁ బడుచున్నదా యన —

ఉల్లాసము:— ౧౧ (శ్రీ) చక్రకృత నృత్తాన్తం
శుభం వాయదివాశుభమ్। కదాచిన్నైవ వక్తవ్య మిత్యాజ్ఞా పరమేశ్వరి॥
అన్తః కౌలో బహిః శైవో జనమధ్యే తు వైష్ణవః।
కౌలం సుగోపయేద్దేవి నారికేళఫలాంబువత్॥

ఈ రెండు శ్లోకముల వలనను గౌలికులకు సమ్మత

వదనము సర్వవిధముల విధింపబడు చున్నది. వైదికధర్మ మన్నో వేదేల సర్వజనులును నానృతం వదేత్" అను విధిని పరమ పవిత్రముగాఁ దలంచుచుండ నీ కులేశు డన్యాప దేశముగ "అనృతం వదేత్" అను విధిని బోధించు చున్నాఁడు. ఇదియే కవికృత మగు కులార్ణవ తంత్రమునకు మొదటిధ్వని "సురాం పిబేత్" అని ప్రత్యక్షవిధి" "పరదారాన్ గచ్ఛేత్" అని రెండవ ధ్వని - శేషించిన గ్రంథమంతయు కవియొక్క సహృదయ కల్పనమే కాని వేదాంత ప్రమాణాను ప్రాణిత మెంత మాత్రమును గాదు. ఇఁక గలినవి సురాపాన విధితోఁబాటు విధింపఁబడిన ప్రత్యక్షవిధి మరియొకంటి నిట్లు నిర్వచింపఁబడి యున్నది.

"మాతరం పితరం భార్యాం భ్రాతరం బాంధవం సుతమ్॥
కులనిందాకరం దేహన్యా దేవా విచారయన్ ॥అని

వైదికధర్మ "మహింసా పరమోధర్మః" యని బోధించుచుండ నీ కులేశుడు సర్వవిధములగు హింసను దన త్రాగుబోతుదనమును గాపాడుకొనుటకు విధించుచున్నాఁడు. త్రాగుబోతుదనమే సకలమగు నకృత్యములకు మూలము. అయ్యది ప్రారంభించినవానికి మిగిలిన పాతకము లర్థసిద్ధములే. అర్చనావ్యాజమునకై నైవేద్యమునకు గోబ్రాహ్మణ వధను విధించు కులేశునకు నితర వధలు తృణప్రాయములని వచింప నక్కర లేదు.

ఇట్టి కులేశకృత్యములను మన్వాదులు అకృత్యములుగా నిర్వచించి యవ్వాని నెపుడైనను ప్రమాదము వలన నాచరించినవానికి ప్రాయశ్చిత్త శాస్త్రమును విధించిరే యవ్వాని

ప్రసక్తి కాలికునకు లేదా యనినచో కలదనుచిట్లు నిర్వచించి యున్నారు.

"ప్రాయశ్చిత్తం భృగోఃపాతః సన్యాసం వ్రతధారణమ్ ।
తీర్థయాత్రాభిగమనం కలౌ పంచ వివర్జయేత్ ॥

అని ప్రాయశ్చిత్త కాండమునఁ బాపములుగా నిర్వచింపఁబడిన విశేషములే పరమ ధర్మములుగా నాచరించు గాలికాధములకు బ్రాయశ్చిత్త కాండపు భయమెందు గలుగును? పాపభీతి యనునది యుండఁగూడదని "నిర్భయత్వా సర్వత్ర" యని పరమసూత్రము బోధించుచునే యున్నది. ఈ ప్రాయశ్చిత్తమును విధించు విబుధలోకమునందు నిందుకేని యుత్కృష్ట్య ముండఁగూడదని— "అగణసంకస్యాపి" యను సూత్రము గంభీరముగా నొప్పుచున్నదే. వేయేల ప్రాయశ్చిత్తమును విధించు బ్రాహ్మణులకంటెఁ గులనిష్ఠుఁడగు శ్వపచుడే యధికుఁడుగ నిర్వచింపఁబడుచున్నాఁడు. శ్వపచునికంటె నీచులుగఁ దలంచఁబడు వేదవేత్తల యాక్షేపాదికము వలనఁ గులనిష్ఠునకించుకేని భయము లేదుగదా. అంతియకాదు. పాపనోదకములుగ విధింపఁబడు ప్రాయశ్చిత్తమును, అందు విధింపఁబడు భృగోఃపాతము సంన్యాసము, వ్రతధారణము, తీర్థయాత్రాభిగమనమును నిందక్షములుగాఁ గాలికునిచేఁ ద్రోసిపుచ్చఁబడియున్న పై విధి పరమ ప్రమాణముగాఁ దలంచు గాలికాధములు ప్రాయశ్చిత్త విశేషములకుఁగూడ పతితులగుచున్నారు. వేయేల ప్రశస్త్రస్మృతి సదాచార పరంపరని యోజించినచో నీ కాలి

సాధనములగు బ్రాహ్మణ వేషధారులను పూజలుఁ జేయ గలుగు ప్రాయశ్చిత్త విశేషములు ప్రకృతమునఁ దెలియ వచ్చెడి ప్రాయశ్చిత్త కాండమున నొకింతయు లభింపదేమో యను భయమును గలుగుచున్నది. వైదికధర్మ రక్షణ తత్పరు డగు రాజన్యులే యింటనీ కౌలికుల యొక్క తస్కర త్వాదికము నుండి వైదికధర్మ మెట్లు ముక్తిని బడయునో దెలియకున్నది. పాపము శాంతించునుగాక !

ఇక నీ కౌలసిద్ధయుం మత్త మాత్తము ధర్మములు రెండు గలవు. అవ్వాని మర్మములను దెల్ప ప్రకృతము నుపసంహ రింపుచున్నాము. ఈ రెంటిలో నగ్రగణ్యము కౌలజ్ఞార్చనము వ తత్త్వమయము కౌలార్చనము తొమ్మిదవ యుల్లాసమున విధింపఁబడి యున్నది.

కౌలజ్ఞుడన — సదామాంసా సవ్యోల్లాసీ సదాచరణ చింతకః
సదా సంశయహీనో యః కౌలయోగీస ఉచ్యతే॥
పిబన్మద్యం పలం ఖాదన్ స్వేచ్ఛాచారపరాయణః।
అహంతదనయోరైక్యం భావయన్వినసేత్సుఖీ॥-

కట్టి కౌలజ్ఞుల నర్చించు విధానమిట్లు విధింపఁబడి యున్నది.

« యో దేవిస్వయమాహూయ కౌలజ్ఞాన్ శుభే దినే।
అభ్యర్చ్య దేవతాబుద్ధ్యా గంధపుష్పాక్షతాదిభిః॥
మద్యాదిభిః పంచముద్రాభిః సద్భక్త్యా పరితోషయేత్।
తేషు తుష్టేష్వహం తుష్టః తుష్టాస్స్యుః సర్వదేవతాః।
భగినీం వా సుతాం భార్యాం యో దద్యాత్కుల యోగినే।
మనుమత్తాయ దేవేశి తస్యపుణ్యానగణ్యతే॥-యని

కౌలసిద్ధుడు కౌలజ్ఞునర్చించి మనుమత్తుడగు కౌలజ్ఞునకు దన

తో బుట్టువునో కూతునో లేక భార్యనో యప్పగించవలయు
నట. ఇంతటి ధర్మసూక్ష్మమును కులేశుడే యెఱుంగవలయును
కౌలిష్ఠుల యొద్దనుండు స్త్రీ లెట్టి తరగతిలో చేర్చవలయు
నో వైదిక ధర్మ తత్వవేత్తలు గమనింతురుగాక! భోగపు స్త్రీలు
సైతము స్వీయ వృత్తి ధనము నాశయముతో గొన్ని హద్దులవఱకు
క్రియాచరించు పవిత్ర వృత్తి ననుసరించుచుందురు. కౌలిష్ఠులకు
సంబంధించిన స్త్రీలకన్నను సర్వవిధముల పరపురుష సాంగత్య
మునకు నలవాటు చేయబడి స్వేచ్ఛ జరించుటయే పరమ
ధర్మమని బోధించి స్వీకరింప జేయబడుటచే నట్టి దుస్థితి
నొందుటకే యెందరో యొకింత ధర్మకోవిదులు గమనింతురు
గాక. ఇచట విశేషించి వ్రాయుటకు వీలులేకున్నవి. ఇట్టి
కౌలిష్ఠు నెడ బ్రాహ్మణ వేషధారులతో సంబంధ బాంధ
వ్యములను జేసికొను వారలెట్టి హృదయములతో జరించు
చున్నారో యా కులేశుడే యెఱుంగవలయును. శ్రీకృష్ణ భగవాను
డర్జునునకు బల్కిన వాక్యమును "స్త్రీషుదుష్టా
సువార్ష్ణేయ జాయతే వర్ణసంకరః" అను దాని నొకింత
యోజించినచో నీ కౌలిష్ఠుల గృహములు వర్ణసంకరులతో
గూడిన గృహములే కాని వేఱొండు గానేరవు. ఏతద్విషయ
ము నిట్టి వారల యొక్క సజాతీయ బంధువర్గము సర్వవిధ
ముల గమనించవలసిన విషయము- దీని నింతటితో నటుంచి
రెండవ ధర్మమును జూపెదము.

రెండవధర్మము శుక్రవారపు విశేషవిధానము. ఇయ్యది
పదియవ యుల్లాసమున నిట్లు వర్ణింపబడియున్నది.

"భృగువారే। లేశానికాన్తా మారూపయౌవనామ్।
కలాష్టాష్టకాం దేవి నిమన్త్ర్యాపూజయపుష్పికీమ్॥

మాంసాది భక్ష్య భోజ్యైర్ద్రవ్యైస్తాం సంతోష్య దేవి శక్తితః।
జపాంతం సమర్ప్యాక్షతయా సహ నివేదయేత్।
దూతీ యాగంతు యః కుర్యాత్కూర్మప్రోక్త విధినా ప్రియే।
ఆజ్ఞా సిద్ధిర్భవేత్తస్య దేవతా ప్రీతిమాప్నుయాత్॥ అని

ఇట్టి విధిననుసరించి ప్రతి కులనిష్ఠుఁడును పవిత్ర శక్తివాక్యమును దప్పక చండాల స్త్రీగమనము జేసి తీరవలసినదే. కావున కులనిష్ఠులగు పురుషులు చండాల స్త్రీగమనమును నియత వ్రతముగ నాచరించువారలును వారల యిండ్ల యందుండు స్త్రీలు కులజ్ఞులను సభ్యగానమును వహించినవారలతో వ్యభిచారమును జేయుటకుఁ బ్రేరేపణఁ జేయఁబడి యధేచ్ఛముగ జాతికుల విచక్షణ లేకుండ దను యిచ్ఛవచ్చినటుల పురుషులతోఁ జరించు లంజలుగను నలరారు చుందురనినచో నించుకేనియు నాశ్చర్య ముండఁగూడదు.

ఇయ్యది కులనిష్ఠుల యిండ్ల యందుండెడి పురుష స్త్రీ స్వభావ మర్మ విభేదనము,

ఇంతవరకు వ్రాయఁబడిన దాని వలననే లోకమచ్చెరువు నొందవచ్చును. లోక సంగ్రహమునకు వైదిక ధర్మ సంగ్రహమునకు నిట్టి కులమర్మమును వ్రాయలేక వ్రాయుం చడ నైనది. ప్రాజ్ఞులు ప్రయోజనమును బడయుదురు గాక!

అనుశాసనము— శ్రోత్రియులమనియు మన్త్ర శాస్త్ర వేత్తలమనియు, శ్రీ విద్యోపాసకులమనియు వంచక వేషములతో బాహ్యమునందు వ్యవహరింపుచు ప్రచ్ఛన్నముగ మద్యము, మాంసము, మత్స్యము, ముద్ర, మైథునము అను పంచమ

కారములను యథేచ్ఛముగ సేవింపుచు అభక్ష్య భక్షణము అపేయపానము, అగమ్యాగమనములను ఉపాసనాధర్మములను పరిగణించుచు చండాలురకంటె నికృష్టములగు వ్యాపారములను నిత్యముముగ గృహాంతరంబులందు జేయుచుండు కర్మచండాలురగునట్టియు, బ్రాహ్మణపదమైన జేయుటకు వెనుదీయనట్టియు డాంబిక బ్రాహ్మణ వేషములతో జరింపుచుండు వైదికధర్మద్రోహులగు కాలికాధములయొక్క దుష్టములగు దురాలోచనములలో శ్రుతిస్మృతి సదాచారపరిమాణ బద్ధులగు చాతుర్వర్ణ్యము వారును బడి పరిచ్యుతిని జెందకుండుటకు గాక వైదిక శ్రీవిద్యాశ్రమము శ్రీపీఠ శిష్యబృందములగు చాతుర్వర్ణ్యము వారికి ననుగ్రహింపబడుచున్నది. కావున శ్రీపీఠ శిష్యబృందములగు చాతుర్వర్ణ్యము వారుని "కాలమర్మవిభేదిని" ని సంపాదించుకొని తన్మూలముగ దుష్టకాలికులును కర్మచండాలురునగు బ్రాహ్మణ వేషధారుల దౌర్జన్యమునుండి పరివాదమును జెందకుండ సర్వపథముల వ్యవహరింపుచు దమయొక్క ధర్మమును గాపాడుకొందురుగాక యని శాసింపుచున్నారము. ఇతి నారాయణస్మృతి:

[illegible]

స్వభాను ఫాల్గున బహుళ అమావాస్య
24—3—1944